# పెన్ పవర్

9th HAPPY ANNIVERSARY

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 337 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | బుధవారం 14 ఆగస్టు 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# లఫంగి రాజకీయాలు చేయను..
## ఓడిపోతే ఊళ్లో వ్యవసాయం చేసుకున్నా

- హరీశ్ రావు వ్యాఖ్యలు బాధించాయి: కన్నీటి పర్యంతమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తాను ఎప్పుడూ క్రెడిట్ కోసం పాకులాడలేదన్న తుమ్మల నాగేశ్వరరావు
- ప్రచారం కోసమే బటన్ నొక్కే పనులు చేయలేదని వ్యాఖ్య
- అవమానించిన వారికి కూడా నేనేంటో తెలుసునన్న తుమ్మల



**హైదరాబాద్ పెన్ పవర్:** తాను లఫంగి రాజకీయాలు చేయనని, ఖమ్మం జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమోషన్ అయ్యారు. సుదీర్ఘంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని వాడుకోలేకపోతున్నామని ఆవేదన చెందానని, అన్ని ప్రాంతాలకు నీళ్లివ్వాలన్నది తన సంకల్పమని అన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం కృషి చేశామన్నారు. కానీ ఆనాటి ప్రభుత్వం లో కొన్ని ప్రత్యేక పరిస్థితి లో దేవాదుల తీసుకుని వచ్చామన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో దుమ్ముగూడెం రెండు విభాగాలుగా చేశామని తెలిపారు. దుమ్ముగూడెం లిఫ్ట్ గురించి ఆనాడు రాజశేఖర్ రెడ్డి కి వివరించి చెప్పానని అన్నారు. ఆనాటి రాజకీయ పరిస్థితి లో రెండింటికీ టెండర్ లు వైఎస్ఆర్ పిలిచారు.. కానీ పూర్తి కాలేదు కానీ ఆ ప్రాజెక్టు కు తిలోదకాలు ఇచ్చారన్నారు. దుమ్ముగూడెం ప్రోజెక్ట్ కు నిధులు ఇవ్వమని కూడా నేను శాసనసభ్యుడు గా పాదయాత్ర చేశానని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా చెప్పానని చెప్పారు. గోదావరి జలాల కోసమే తాను టీఆర్ఎస్ లో చేరానని అన్నారు. కేసీఆర్ తోనే పథకం మొదలు పెట్టించామని తెలిపారు. రెండో సారి బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చాక కూడా సీతారామా ప్రాజెక్టు పంపు హౌస్ ల వరకే పరిమితం అయ్యిందని చెప్పారు. రోళ్ళ పాడు బయ్యారం అలైంజ్ మెంట్స్ మార్చారని, ప్రస్తుతం ముదు పంపు హౌస్ లు పూర్తి అయ్యాయన్నారు. రాజకీయ నాయకుడిగా ప్రజలకు సేవ చేయడంలో సంతృప్తి ఉందన్నారు. తాను ఎక్కడా ప్రచార అర్భాటానికి వెళ్లలేదని, తాను సంకుచిత మనిషిని కాదని అన్నారు. ఫ్లెక్సీ నాయకుడిని అసలే కాదని,

వివరాలు 2లో..

## కమీషన్ల కోసం ప్రాజెక్టుల పేర్లు మార్చి రీ డిజైన్.. వాళ్లవి అన్నీ అబద్ధాలే




**హైదరాబాద్ పెన్ పవర్:**కమీషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాంగ్రెస్ చేపట్టిన రాజీవ్, ఇందిరా ఎత్తిపోతలకు సుంకిశాలగా పేరు మార్చి రీ డిజైన్ చేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా ప్రాజెక్టులతో 2 వేల కోట్లతో 6 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. 19 వేల కోట్లతో సీతారామ నిర్మించారని.... కమీషన్ల కక్కుర్తితో సీతారామ ఎస్టిమేషన్ ను పెంచారని ఆరోపించారు ఉత్తమ్. బీఆర్ఎస్ హయాంలో సీతారామ

వివరాలు 2లో..



## మొద్దు నిద్ర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బయటకు తీసుకువచ్చాం

- హాస్టళ్లలో అంతా బాగానే ఉందన్న ఆలోచన నుంచి బయటకు తీసుకువచ్చామన్న కేటీఆర్
- కేసీఆర్ ప్రారంభించిన 1000కి పైగా గురుకులాలపై శ్రద్ధ పెట్టాలని సూచన
- ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొన్నందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర నుంచి మేల్కొన్నందుకు సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డిప్యూటీ సీఎం

వివరాలు 2లో..

## రుణమాఫీ, రైతుబంధుపై కాంగ్రెస్ నేతలు చర్చకు సిద్ధమా?



- రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు వారి తరపున బీజేపీ పోరాటం చేస్తుందన్న ఎంపీ
- తెలంగాణలో 30 లక్షల మందికి రుణమాఫీ జరగలేదని విమర్శ
- రైతులకు ప్రధానంగా నాలుగు హామీలు ఇచ్చారన్న ఈటల రాజేందర్

**హైదరాబాద్ పెన్ పవర్:**రుణమాఫీ, రైతుబంధుపై కాంగ్రెస్ నేతలు చర్చకు సిద్ధమా? అని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు.

వివరాలు 2లో..

## మళ్లీ తెరపైకి కోవర్టు పాలిటిక్స్..




**స్టేట్ పొలిటికల్ బ్యూరో పెన్‌పవర్ హైదరాబాద్, ఆగస్టు 13:** తెలంగాణ రాజకీయం మయా రంజుగా నడుస్తోంది. రోజుకో ఇష్యూపై నేతలు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా బీజేపీ నేతల తీరుపై నిప్పులు చెరిగారు బీఆర్ఎస్ నేతలు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని మళ్లీ రచ్చ మొదలెట్టారు. తెలంగాణలో షాడో మంత్రుల పాలన నడుస్తోందంటూ ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు రెండు విలీన ప్రచారంతో ఉక్కబోత అనుభవిస్తున్నాయి?.. మాకు.. మాకూ ఏ సంబంధం లేదు నమ్మండి మహాప్రభో అంటూ చెప్పుకోవడానికి నానాపాట్లూ పడుతున్నాయి?. ఇంతకీ విలీన ప్రచారం ఎందుకు జరుగుతోంది?ఈ ప్రచారంలో వాస్తవమెంత?

వివరాలు 2లో..

## కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటీ



**స్టేట్ బ్యూరో పెన్‌పవర్ హైదరాబాద్, ఆగస్టు 13:** ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈఏడాది మార్చి 15న అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ తనయ ఐదు నెలలుగా జైల్లోనే ఉన్నారు. ఆమె బెయిల్ కోసం అనేక కారణాలతో వేసిన పిటిషన్లను ఇటు రవూస్ అవెన్యూ కోర్టు.. అటు ఢిల్లీ హైకోర్టు తిరస్కరించాయి. దర్యాప్తు సంస్థలు బెయిల్ ఇవ్వకూడదని వాదిస్తున్నాయి. దీంతో ఆమె ఇప్పటి వరకు చేసిన బెయిల్ ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. తాజాగా ఆమె ఢిల్లీ మద్యం కేసులో ఈడీ, సీబీఐ దాఖలు చేసిన కేసుల్లో తనకు బెయిల్ ఇవ్వాలంటూ కల్వకుంట్ల కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ రావడంతో కల్వకుంట్ల కవిత కూడా తనకు బెయిల్ వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. కానీ సర్వోన్నత న్యాయస్థానంలో కూడా ఆమెకు నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్

వివరాలు 2లో..

## ఇంకా దొరకని... 131 మంది...



**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ ఆగస్టు 13:** కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో జులై 30న కొండ చరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన యావత్ దేశాన్ని కలచి వేసింది. ఈ విపత్తులో దాదాపు నాలుగు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ఘటన సంభవించి రెండు వారాలు కావొస్తున్నా ఆ విలయం ఇంకా కళ్లముందు కదలాడుతూనే ఉంది. ఈ విపత్తులో వందలాది మంది గల్లంతయ్యారు. ఇంకా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆప్తులను కోల్పోయిన బాధితులు ఎంతోమంది ఉన్నారు. ఈ విషాదాన్ని గుర్తుచేసుకుంటేనే ఇంకొంతమంది కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి.

వివరాలు 3లో..

## భారీగా పెరగనున్న భూముల విలువ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 13:** తెలంగాణలో భూముల విలువ పెంపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. భూముల విలువ పెంపుపై ఈ నెలఖారులో ప్రజల నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 17లోగా దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో భూముల

వివరాలు 3లో..

## రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ....




**న్యూస్ డెస్క్ పెన్‌పవర్ ఆగస్టు 13:** ఎన్డీఏ కూటమి రాజ్యసభలో పూర్తి మెజార్టీ సాధించనుంది. కీలక బిల్లులను ఆమోదింపజేసు కోవడం కోసం ఎగువసభలో మెజారిటీ ఉండటం కీలకం.

వివరాలు 3లో..

## ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్

### సెబీ చీఫ్ రాజీనామా డిమాండ్ చేస్తూ ఆందోళనలకు పిలుపు

### సెబీ చీఫ్ పూరీ బుచ్‌కు అదానీ గ్రూప్‌తో సంబంధాలున్నాయన్న హిండెన్‌బర్గ్ రిపోర్ట్

### జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్



**హైదరాబాద్ పెన్ పవర్:**అదానీ గ్రూపుతో సెబీ చీఫ్ మధాబి పూరీ బుచ్‌కు సంబంధాలు ఉన్నాయంటూ అమెరికా షార్ట్ సెల్లర్ సంస్థ 'హిండెన్‌బర్గ్' చేసిన సంచలన ఆరోపణల ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో... సెబీ చైర్మన్ పదవికి పూరీ బుచ్ రాజీనామా, స్టాక్ మార్కెట్లకు సంబంధించిన

వివరాలు 2లో..



## స్ట్రాంగ్ టీమ్ ఏర్పాటులో రేవంత్

**స్టేట్ బ్యూరో పెన్‌పవర్ హైదరాబాద్, ఆగస్టు 13:** రాజకీయాల్లో అనుభవం ముఖ్యం కాదు. అప్పటికప్పుడు అనువైన నిర్ణయాలు తీసుకోవడమే రాజకీయాల్లో రాణిస్తారు. గతంలో మంత్రి పదవి కూడా దక్కని రేవంత్ రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు. ఇది ఆయన వద్దకు చేరిన పదవి కాదు. శ్రమించి.. చెమటోడ్చి తన వద్దకే పదవిని రప్పించుకున్నారు. ఉద్దండులను, సీనియర్ నేతలను తోసిరాజని ఆయన పదవి తెచ్చుకోవడం ఆషామాషీ కాదు. ఎందుకంటే అది కాంగ్రెస్ పార్టీ. ఒకరు ముందుకు నెడితే.... నలుగురు వెనక్కు లాగుతారు.

వివరాలు 2లో..

# సంపాదకీయం

## విశ్వ క్రీడల్లో వివాదాలు

పారిస్ ఒలింపిక్స్‌ను కొన్ని వివాదాలు చుట్టుముట్టాయి. లింగ అర్హత, డ్రగ్స్, యాంటీ సెక్స్ బెడ్‌లు, బాక్సింగ్ పాయింట్లు ఇలా ఎన్నో వివాదాలు విశ్వ క్రీడల్లో జరిగాయి. డ్రగ్స్ కొనేందుకు యత్నించిన ఆస్ట్రేలియ హాకీ జట్టు ఆటగాడు టామ్ క్రెయిగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్రెయిగ్‌ను విచారణ కోసం యాంటీ డ్రగ్ విభాగానికి అప్పగించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనపై క్రెయిగ్ క్షమాపణలు చెప్పాడు. తాను ఘోరమైన తప్పు చేశానని... తన చర్యకు పూర్తి బాధ్యత వహిస్తానని తెలిపాడు. లైంగిక వేధింపుల ఆరోపణలపై ఈజిప్టుకు చెందిన 26 ఏళ్ల ఒలింపిక్ రెజ్లర్ మొహమ్మద్ ఇబ్రహీంను అరెస్టు చేసినట్లు ఫ్రెంచ్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. మొహమ్మద్ టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు. పారిస్ కేఫ్ వెలుపల వెనుక నుంచి ఒక మహిళను పట్టుకున్నందుకు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పారిస్ ప్రాసిక్యూటర్లు తెలిపారు. స్వదేశానికి వెళ్లే కొద్ది గంటల ముందు మొహమ్మద్ ఈ పని చేశాడుఒలింపిక్ విలేజ్ నుంచి అందంగా ఉందన్న కారణంతో పరాగ్వే స్విమ్మర్ లువానా అలోన్సోను పంపించేయడం కూడా వివాదం రేపింది. ఆమె అందం కారణంగానే బయటకు పంపిచారనే ప్రచారం జరిగింది. ఆమె అందంతో జట్టులోని ఇతర ఆటగాళ్లను తప్పుదోవ పట్టిస్తోందన్న కారణంతో అలోన్సోను స్వదేశానికి పంపించేశారు. ఆమె పరాగ్వే జట్టులో అనుచితమైన వాతావరణాన్ని సృష్టించిందని పరాగ్వే ఒలింపిక్ కమిటీ వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఓ అథ్లెట్‌కు ఊహించని విధంగా ఓటమి ఎదురైంది. పురుషుల పోల్ వాల్ట్ ఈవెంట్లో పురుషాంగం తగిలి... ఫ్రెంచ్ అథ్లెట్ ఆంథోనీ అమ్మిరాటికి పతకం చేజారింది. జంప్ చేస్తున్నప్పుడు జననాంగం పోల్‌కు తగిలడంతో అతను నాలుగో స్తానంలో నిలిచాడు. అయితే ఇదే ఇప్పుడు అంథోనీకి పోర్న్ సినిమాల్లో బోలెడు ఆఫర్లను తెచ్చిపెట్టింది. పోర్న్ సినిమాల్లో నటిస్తే 2, 50,000 డాలర్లు ఇస్తామని కూడా అంథోనీకి ఆఫర్ లెటర్ వచ్చింది. అయితే అతడు దానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదు. ఈ ఒలింపిక్స్‌లో లింగ అర్హత వివాదం తీవ్ర కలకలం రేపింది. సాక్షాత్తూ ఇటలీ ప్రధాని మెలోని కూడా దీనిపై స్పందించాల్సి వచ్చింది. మహిళల కుస్తీల్లోకి ఎక్స్, వై క్రోమోజోమ్‌లు ఉన్న అథ్లెట్లను ఎలా అనుమదిస్తారని చాలామంది ప్రశ్నించారు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ మొత్తం 7 పతకాలు సాధించే అవకాశం ఉన్నా.. కేవలం 6 పతకాలు మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే ఈ ఒలింపిక్స్‌లో భారత్ మరో 7 పతకాలు సాధించి ఉండేది. కానీ, ఈ పతకాలు తృటిలో మిస్ అయ్యాయి. గల్లంతైన ఆ 7 పతకాల వివరాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.ఈ ఒలింపిక్స్‌లో మను భాకర్ అద్భుత ప్రదర్శన చేసి 2 కాంస్య పతకాలు సాధించింది. అయితే, మను భాకర్ పతకం సాధించే అవకాశం ఉంది. ఆమె 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలో పతకం సాధించలేదు. కానీ, తృటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది.బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సెమీఫైనల్‌కు చేరాడు. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోవాల్సి వచ్చింది. ఆ తర్వాత కాంస్య పతక మ్యాచ్‌లో ప్రారంభంలోనే ఆధిక్యం సాధించాడు. ఆపై తన లయను కోల్పోయాడు. 13-21, 21-16, 21-11 తేడాతో మలేషియాకు చెందిన లీ జి జియా చేతిలో ఓడిపోయాడుమహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచింది.మహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడాతో భారత్ పతకాల ఆశలు అడియాశలయ్యాయి. చివరికి ఈ జంట నాలుగో స్థానంలో నిలిచిందిమిక్స్‌డ్ ఆర్చరీ టీమ్‌లో ధీరజ్ బొమ్మదేవర, అంకిత భకత్ భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. కాంస్య పతక పోరులోనూ ఈ జోడీ ఆడింది. ఈ మీట్‌లో భారత్‌కు మరో పతకం వస్తుందని అంతా భావించారు. కానీ, అమెరికాకు చెందిన కేసీ కౌఫోల్డ్, బ్రాడీ ఎలిసన్ 2-6తో ధీరజ్ బొమ్మదేవర, అంకితా భకత్ జోడీని ఓడించి పతకం సాధించాలనే భారత్ కలను నీరుగార్చారు. ఇక్కడ కూడా ఈ భారత జోడీ నాలుగో స్థానం దక్కించుకుంది.భారత షూటర్ అర్జున్ బాబుటాకు కూడా పతకం సాధించే అవకాశం వచ్చింది. అతను 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతక మ్యాచ్ ఆడాడు. అయితే, క్రొయేషియా ఆటగాడు మారిసిక్ మిరాన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు. దీంతో భారత్ మరో పతకం సాధించాలన్న కల చెదిరిపోయింది.భారత స్టార్ మహిళా అథ్లెట్ మీరాబాయి చాను నుంచి దేశంలోని కోట్లాది మంది క్రీడాభిమానులు పతకం ఆశించారు. టోక్యో ఒలింపిక్స్‌లో మీరాబాయి చాను రజత పతకం సాధించింది. ఆమె నుంచి ఈసారి బంగారు పతకం ఆశించారు. అయితే, కేవలం 1 కేజీతో నాలుగో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందిమహిళల రెజ్లింగ్ 50 కేజీల విభాగంలో వినేశ్ ఫోగట్ ఫైనల్ చేరింది. అయితే, ఫైనల్స్‌కు ముందు బరువు పెరగడంతో ఆమె అనర్హురాలైంది. ఈ ఘటన జరిగి ఉండకపోతే భారత్‌కు బంగారు పతకం లేదా రజత పతకం వచ్చి ఉండేదిఇమానే ఖలీఫ్ ఉదంతం అయితే కొన్నిరోజులపాటు క్రీడా ప్రపంచాన్ని ఊపేసింది. ఒలింపిక్ ఆరంభ వేడుకల్లో లాస్ట్ సప్పర్ పేరడిపైనా వివాదం చెలరేగింది. ట్రంప్ కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఒలింపిక్ నిర్వహణ కమిటీ క్షమాపణలు కూడా చెప్పింది

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

# మళ్లీ తెరపైకి కోవర్టు పాలిటిక్స్..

- మొదటి పేజీ తరువాయి

ఈ ప్రచారంతో మునిగేదెవరు?తేలేదెవరు?.?నిజం గడపదాటేలోపు? అబద్ధం ఊరంతా తిరిగొస్తుందంటా?. ఈ సామెత ఎవరు చెప్పారోగానీ? రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఇప్పుడు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమట?. అంటూ సోషల్ మీడియాలో మొదలైన ప్రచారం అబద్ధమని చెప్పుకోడానికి ఇరుపార్టీల నేతలు నానా తంటాలు పడుతున్నారు.తప్పుడు ప్రచారం చేసిన వారిని కోర్టుకు ఈడుస్తామని బీఆర్ఎస్ హెచ్చరిస్తుంటే? అసలు అలాంటి ఊసేలేదంటూ బీజేపీ నేతలు మొత్తు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారానికి మరింత మసాలా దట్టిస్తూ కాంగ్రెస్ నేతలు పండగ చేసుకుంటున్నారు.ఎవరు పుట్టించారో? ఎందుకు పుట్టించారో? ఏం ఆశిస్తున్నారో? కానీ, బీజేపీలో బీఆర్ఎస్ విలీనమనే ప్రచారం రెండు పార్టీలకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షంగా రెండు పార్టీలూ చేతులు కలిపి ప్రభుత్వంపై పోరాడటానికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. రాజకీయ వ్యూహాలు రచించడంలో అపర చాణుక్యుడిగా పేరు తెచ్చుకున్న మాజీ సీఎం కేసీఆర్‌కే ఇలాంటి సంకట స్థితి ఎదురుకావడం?. ఈ క్లిష్ట పరిస్థితి నుంచి ఆయన ఎలా బయటపడతారనేది ఆసక్తి పుట్టిస్తోంది.వాస్తవానికి బీజేపీలో బీఆర్ఎస్ విలీనమన్న ప్రస్తావన రెండు పార్టీల నేతలు అసలు ఊహించలేకపోతున్నారు. నిజమో అబద్ధమో తేలకపోయినా.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతో వెళ్లాలనే ప్రయత్నం బీఆర్ఎస్ చేసిందనే టాక్ నడిచింది. అదప్పుడు పట్టాలెక్కలేదు. అయితే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా డీలా పడిపోవడంతో ఇక విలీన ప్రచారం జోరందుకుంది. ఆ దిశగా రెండు వైపుల నుంచి ఎలాంటి కదలిక లేకపోయినా, అసలు అలాంటి అవసరం ఇప్పుడు రెండు పార్టీలకూ ఏ మాత్రం లేకపోయినా?. ఈ ప్రచారానికి ప్రభుత్వ పెద్దలు ఎక్కువ ప్రాధాన్యమివ్వడం ఆసక్తికరంగా మారింది.అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్, బీజేపీ మధ్య సత్సంబంధాలు ఉన్నాయనే ప్రచారంతోనే రెండు పార్టీలూ నష్టపోయాయనే విశ్లేషణలు ఉన్నాయి. ఆ తర్వాత రెండు పార్టీలు పొత్తులు కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయనే ప్రచారంతో లోక్ సభ ఎన్నికల్లో కారుకు గండి పడింది. ఇక ఇప్పుడు ఆ రెండు పార్టీలూ కలిసిపోనున్నాయనే ప్రచారంతో బీజేపీ, బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయిబీఆర్ఎస్ నేత వివేకానంద. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీల మధ్య బంధం రోజురోజుకూ బలపడుతోందన్నారు. అంతేకాదు కేంద్రమంత్రి బండి సంజయ్‌పైనా ఘాటుగా రియాక్ట్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కోవర్టులా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు బండి సంజయ్ కేంద్ర మంత్రి కాదని.. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని వివేకానంద హాట్ కామెంట్స్ చేయడం ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్‌రెడ్డిపైనా విమర్శలు గుప్పించారు వివేకానంద. బీజేపీ నేతలపై రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపిస్తున్నారన్నారు. ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ స్నేహం వల్ల రాష్ట్రానికి ఉపయోగం లేకపోగా.. నష్టం ఎక్కువ జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు? చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు వివేకానంద. రేవంత్‌రెడ్డి బీజేపీతో ఫ్రెండ్‌షిప్‌ను పక్కనపెట్టి? పాలనపై దృష్టి పెట్టాలన్నారు.ఇటు మరో బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి సైతం? బీజేపీ, కాంగ్రెస్ ఒకటేనన్నారు. కేటీఆర్‌ను జైలులో వేస్తామంటున్న బండి సంజయ్?అసలు కేంద్రమంత్రా, ముఖ్యమంత్రా?? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయని.. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మధ్య ఓ అవగాహన ఉందన్నారు.అంతకుముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పలుసార్లు ఇవే కామెంట్స్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ముమ్మాటికి ఒకటేనంటూ విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం? బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎప్పటినుంచో ఫ్రెండ్స్ అని ఆ విషయం అందరికి తెలుసంటోంది. ఇటు బీజేపీ సైతం ఏం తగ్గట్లేదు.. హే మాకు ఎవరిదో దోస్తీ లేదు అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే కలిసి పనిచేస్తున్నాయంటూ కౌంటర్ ఎటాక్‌కి దిగుతున్నారు॰

## మొద్దు నిద్ర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బయటకు తీసుకువచ్చాం

- మొదటి పేజీ తరువాయి

మల్లు భట్టివిక్రమార్క గురుకులాల సందర్శనకు బయలుదేరాడంటూ వచ్చిన పోస్ట్‌ను రీట్వీట్ చేస్తూ కేటీఆర్ పైవిధంగా స్పందించారు.గురుకుల హాస్టళ్లలో అంతా బాగానే ఉందన్న గాఢ నిద్ర నుండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బయటకు తీసుకు రాగలిగామని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1000కి పైగా గురుకులాల్లో ప్రాణనష్టం జరగకుండా, ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని కేటీఆర్ ఇటీవల తెలిపారు. తమ ఈ ప్రకటనతో ప్రభుత్వం మేలుకొందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. నిన్న బీబీపేట పాఠశాలలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్టు వార్తలు వచ్చాయి. గురుకులాల్లో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న ఘటనల పట్ల కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

## లఫంగి రాజకీయాలు చేయను..

- మొదటి పేజీ తరువాయి

ఓడిపోతే ఊళ్లో వ్యవసాయం చేసుకున్నానని అన్నారు. సీతారామా ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నాయకులు క్రెడిట్ తీసుకున్నా తనకు బాధలేదన్నారు. తాను కట్టించిన వంతెనలు తనకు పేరు తెచ్చిపెట్టాయన్నారు. ఓడినంత మాత్రానా నాయకుడు కాదని తాను అనటం లేదన్నారు. 'రేపు 15 న రండి మీ నెత్తిన కూడా నీళ్ళు జల్లుత.. పనులు పూర్తి చేయడం నా పని.. నా స్వార్థం కోసం పని చేయను.'అంటూ మంత్రి ఎమోషన్ అయ్యారు.

## స్ట్రాంగ్ టీమ్ ఏర్పాటులో రేవంత్

- మొదటి పేజీ తరువాయి

అలాంటి కాంగ్రెస్ ను తన నాయకత్వంలో అధికారంలోకి తేవడం నిజంగా రేవంత్ రెడ్డి లక్కు అనే చెప్పాలి. పదేళ్లు ఎవరికీ సాధ్యం కానిది తాను చేసి చూపించారన్న పేరును హైకమాండ్ వద్ద తెచ్చుకోగలిగారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అనేక అనుమానాలు బయలుదేరాయి. బీఆర్ఎస్ నేతలే ఈ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తామని బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని నేతలు చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ను సోదిలో లేకుండా చేయగలిగారు. ఒక్క సీటు రాకుండా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. ఎందుకంటే రైతు రుణమాఫీతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలుకు తేదీలు చెప్పి మరీ ప్రజలను మరలా కాంగ్రెస్ వైపు సమర్థవంతంగా తిప్పగలిగారు. వచ్చింది ఎనిమిది స్థానాలయినా తక్కువేమీ కాదు. ఎందుకంటే బీజేపీని తట్టుకుని మరీ కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంటు స్థానాలను దక్కించుకోగలిగింది.ఇక కాంగ్రెస్ లోనూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నాళ్లు ఉంటారన్న అనుమానం అందరిలోనూ కలిగింది. ఈ నేపథ్యంలో తన చుట్టూ ఉన్న టీంను ఆయన గట్టిగా చేసుకున్నారు. ముఖ్యంగా దళిత సామాజికవర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క లేకుండా రేవంత్ రెడ్డి అడుగు కూడా బయటపెట్టరు. ప్రతి కార్యక్రమంలో ఆయన తన వెంట ఉండేలా చూసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లినా.. మరో చోటకు వెళ్లినా భట్టికి ఇచ్చే గౌరవం మరొక నేతకు ఆయన ఇవ్వడం లేదు. అలాగే ఎన్నికలకు ముందు వరకూ తనపై ఒంటి కాలుపై లేచే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలను కూడా ఆయన దారికి తెచ్చుకోగలిగారు. ఎంతగా అంటే మరోసారి సీఎం రేవంత్ అనే అన్నంత తరహాలో వారు చేస్తున్న వ్యాఖ్యలు రేవంత్ వారిని ఏ రకంగా సెట్ చేయగలిగారో చెప్పకనే చెప్పాలి. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తన వైపునకు రప్పించడంలో కూడా రేవంత్ సక్సెస్ అయ్యారనే చెప్పాలి. మైండ్ గేమ్ ఆడి కొందరు నేతలను నేరుగా బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి తెచ్చుకోగలిగారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకత్వం నుంచి కొంత ఇబ్బందులు ఎదురయినప్పటికీ రేవంత్ రెడ్డి వారిని బుజ్జగించి మరీ పార్టీలో చేర్చుకున్నారు. జగిత్యాల వంటి చోట సీనియర్ నేత జీవన్ రెడ్డి అలక బూనినా అక్కడి నుంచి సంజయ్ కుమార్ కు పార్టీ కండువా కప్పడంలో సక్సెస్ అయ్యారు. ఇలా ఒక్కొక్కటి అధిగమిస్తూ అసెంబ్లీలో, మండలిలో కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటూ పోతున్నారు. నిత్యం ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కారానికి చూపుతూ కేసీఆర్ కు, తనకు మధ్య తేడాను చూపిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి రోజు రోజుకూ స్ట్రాంగ్ అవుతున్నారు. ఇక అమెరికా పర్యటనతో పెట్టుబడులు తేవడంలో సక్సెస్ అయి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోమని నిరూపించుకోగలిగారు.

# కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటీ

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం నిరాకరించింది. ఎమ్మెల్సీ కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారుఓ ప్రజాప్రతినిధిగా, మహిళ అయిన కవితను ఇంకెంత కాలం జైల్లో ఉంచుతారు అంటూ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇప్పటికే బెయిల్ పొందిన మనీశ్ సిసోడియా, కేజ్రీవాల్ కేసులను ఉదహరించారు. అయితే, రోహత్గీ వాదనల సందర్భంగా కేసు పెట్టిన ఈడీ, సీబీఐలకు తాము నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి స్పష్టంగా చేశారు. దీంతో కనీసం మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వండి అని కవిత లాయర్ రోహత్గీ ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు జస్టిస్ గవాయి నిరాకరించారు. వారి అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే వాదనలు వింటామని తెలిపారు. అప్పటి వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఆగస్టు 20వ తేదీకి వాయిదా వేశారు. ఈ లోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐలకు ఆదేశాలు జారీ చేశారు.ఇదిలా ఉంటే.. ఇప్పటికే కవిత రవుస్ అవెన్యూ కోర్టును, ఢిల్లీ హైకోర్టును పలుమార్లు బెయిల్ కోసం ఆశ్రయించారు. దర్యాప్తు సంస్థలు బెయిల్ ఇవ్వొద్దని వాదించాయి. ఈ స్కాంలో కవితే కీ పిన్ అని, ఆమె సాధారణ వ్యక్తి కాదని, బయటకు వస్తే సాక్షాలు తారుమారు చేస్తారని తెలిపాయి. ఇప్పటికే మద్యం పాలసీ కేసులో కవిత సాక్ష్యాలను ధ్వంసం చేయడంతోపాటు సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని విన్నవించాయి. మహిళ అనే కారణంగా బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, అత్యంత ప్రభావం చూపే వ్యక్తిగా కవితను దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. దర్యాప్తు సంస్థల వాదనలతో కోర్టులు ఏకీభవించాయి. దీంతో బెయిల్ పిటిషన్లను తిరస్కరించాయి.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటూ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. ప్రస్తుతం ఆమె ఢిల్లీలో తీహార్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. దాదాపు 5 నెలల నుంచి ఆమె జైల్లోనే ఉంటున్నారు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఆమె చేయని ప్రయత్నాలు అంటూ లేదు. తాజాగా సోమవారం కూడా సుప్రీంకోర్టులో బెయిల్ కు సంబంధించి కవితకు మరోసారి చుక్కెదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్ ధర్మాసనం ఒప్పుకోలేదు. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. " కవిత ఒక మహిళా ప్రజా ప్రతినిధి. ఎమ్మెల్సీగా ఉన్నారు. విచారణ పేరుతో ఆమెను ఇంకెంతకాలం జైల్లో ఉంచుతారు. ఇప్పటికే ఈ కేసులో మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. వారికి బెయిల్ మంజూరయింది. కవితకు కూడా బెయిల్ మంజూరు చేయాలని" రోహత్గీ వాదించారు.రోహత్గీ వాదనల సమయంలోనే ఈడీ, సీబీఐ లకు నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ గవాయి పేర్కొనడం విశేషం. ఇదే క్రమంలో కనీసం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత తరఫు లాయర్ రోహత్గీ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఇందుకు గవాయి ఒప్పుకోలేదు. వారు అభిప్రాయాలను వెల్లడించిన తర్వాతే.. వాదనలు వింటామని.. అప్పటివరకు ఆమెకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఆగస్టు 20 కి వాయిదా వేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. ఈలోపు అఫిడవిట్ ఫైల్ చేయాలని ఈడీ, సీబీఐ కి ఆదేశాలు జారీ చేసింది. ఇక కవిత ఇప్పటికే దిగువ న్యాయస్థానాలలో బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేశారు. అయితే అందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు గట్టిగా కౌంటర్ ఇచ్చాయి.."కవిత సామాన్యమైన వ్యక్తి కాదు. ఆమె సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తారు. ఇలాంటి సమయంలో విచారణ అనేది పక్కదారి పడుతుంది. అలాంటప్పుడు ఆమె జైల్లోనే ఉండాలని" దర్యాప్తు సంస్థలు కోర్టుకు విన్నవించాయి. వారి వాదనలతో ఏకీభవించిన కోర్టు కవితకు బెయిల్ మంజూరు చేయలేదు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడంతో.. కవితకు కూడా ఊరట లభిస్తుందని అందరూ భావించారు. కానీ అలా జరగలేదు. దీంతో భారత రాష్ట్ర సమితి నాయకులు మరోసారి నిరాశలో మునిగిపోయారు. కాగా ఇటీవల కవిత అరెస్టుకు సంబంధించి తొలిసారి కేసీఆర్ స్పందించారు. బిడ్డ అరెస్టు అయితే ఈ తండ్రికి మాత్రం బాధ ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.

# రుణమాఫీ, రైతుబంధుపై కాంగ్రెస్ నేతలు చర్చకు సిద్ధమా?

- మొదటి పేజీ తరువాయి

రైతులకు ఇచ్చిన హామీలు అమలయ్యేంత వరకు వారి తరపున బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నో హామీలతో పాటు రైతులకు ఇచ్చిన హామీల విషయంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణలో 30 లక్షల మందికి రైతు రుణమాఫీ జరగలేదన్నారు.తాము అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని, కాబట్టి ఇప్పుడే వెళ్లి రుణాలు తీసుకోవాలని ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని గుర్తు చేశారు. అలాగే రైతులతో పాటు కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ ఇప్పటి వరకు దానిని ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఏ హామీని నెరవేర్చడం లేదన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతాంగానికి ప్రధానంగా నాలుగు హామీలు ఇచ్చిందని ఈటల వెల్లడించారు. అందులో మొదటిది రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రెండోది... రైతులకు, కౌలు రైతులకు రైతుబంధు, మూడోది... అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్, నాలుగోది రైతు కూలీలకు నెలకు రూ.1000 చొప్పున 12 నెలలకు రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ మీద కోపంతోనే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు తప్ప... మిమ్మల్ని చూసి కాదని గుర్తించాలని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఐదేళ్ల కోసం ప్రజలు మీకు అధికారం కట్టబెట్టారని, అందులో ఇప్పటికే 8 నెలలు పూర్తయిందన్నారు. కానీ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూ పాలన సాగించవద్దని హితవు పలికారు.

## ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్

- మొదటి పేజీ తరువాయి

ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీతో (జేపీసీ) విచారణ జరిపించాలన్న డిమాండ్లతో ఈ నెల 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది.

తదుపరి జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో ఇవాళ (మంగళవారం) జరిగిన సమావేశంలో ఈ మేరకు పార్టీ నిర్ణయించింది. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర పార్టీ విభాగాల చీఫ్‌లు, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

"సెబీ, అదానీ కంపెనీ మధ్య సంబంధం ఉందంటూ వెలువడుతున్న షాకింగ్ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది. స్టాక్ మార్కెట్‌లోని చిన్న మదుపర్ల డబ్బును ప్రమాదంలోకి నెట్టకూడదు" అని సమావేశం అనంతరం మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

ఇక కాంగ్రెస్ మీటింగ్‌కు సంబంధించిన అంశాలను పార్టీ సీనియర్ లీడర్ వేణుగోపాల్ వెల్లడించారు. మోదీ ప్రభుత్వం తక్షణమే సెబీ చైర్‌పర్సన్‌ను రాజీనామా కోరాలని, విచారణ కోసం జేపీసీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ మేరకు ఆగస్టు 22న దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించామని వివరించారు.

## కమీషన్ల కోసం ప్రాజెక్టుల పేర్లు మార్చి రీ డిజైన్.. వాళ్లవి అన్నీ అబద్ధాలే

- మొదటి పేజీ తరువాయి

కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు ఉత్తమ్. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తెచ్చామని కేటీఆర్ చెబుతున్నాడు..కానీ.. ఈ రోజు వరకు సీడబ్ల్యూసీ పర్మిషన్ పూర్తి స్తాయిలో రాలేదన్నారు. బీఆర్ఎస్ వి అన్నీ అబద్దపు ప్రచారాలేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. సీతారామ మోటర్లు బిగించింది తామేనని చెప్పారు బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులకు లక్షా 81 వేలు ఖర్చు చేశారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ ను ఆగం చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టే పనిలో ఉన్నామన్నారు. కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎకరాకు నీళ్లియ్యలేదన్నారు. పదేళ్లు తూతూ చేశారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదన్నారు ఉత్తమ్. తాము పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు ఉత్తమ్.

# డ్రగ్స్ పెడ్లర్ మస్తాన్ సాయి అరెస్ట్ -

## లావణ్య, రాజ్ తరణ్ వ్యవహారంతోనూ లింకులు !



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ గుంటూరు ఆగస్టు 13:** లావణ్య, రాజ్ తరుణ్ వ్యవహారంలో ఎక్కువగా వినిపించిన పేరు మస్తాన్ సాయి. లావణ్యకు మస్తాన్ సాయినే డ్రగ్స్ సరఫరా చేసేవాడని..ఆయనతోనే చాలా కాలం సహజీవనం చేసిందని రాజ్ తరుణ్ ఆరోపించారు. అయితే అప్పట్నుంచి ఈ మస్తాన్ సాయి అనే వ్యక్తి కనిపించకుండా పోయారు. పలు డ్రగ్స్ కేసుల్లో ఈ మస్తాన్ సాయి ఉన్నట్లుగా గుర్తించిన హైదరాబాద్ పోలీసులు పట్టుకునేందుకు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. గుంటూరులోని ఓ దర్గాలో తలదాచుకున్నట్లుగా గుర్తించి..అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ కు తరలించి విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మస్తాన్ సాయి అనే వ్యక్తి డ్రగ్స్ బిజినెస్‌ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని గుర్తించారు. హైదారాబాద్ లోని వరలక్ష్మి టిఫిన్స్ ,ఇటీవల డిల్లి నుంచి డ్రగ్స్ తెస్తున్న నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయిని గుర్తించారు. పోలీసులు మస్తాన్ సాయి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అందులో వివరాలను పరిశీలిస్తే.. మైండ్ బ్లాంకయ్యే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మస్తాన్ సాయి ఫోన్ లో చాలా మంది అమ్మాయి ల ప్రైవేటు వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. పలువురు అమ్మాయిలు ప్రయివేటు వీడియోలు చిత్రకరించి బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు గుర్తించారు. మస్తాన్ సాయి మొబైల్ లో వీడియోలపై ఆరా తీస్తున్న పోలీసులు .. వారిని ఎలా ట్రాప్ చేశారో తెలుసుకుంటున్నారు. ఏపీ , తెలంగాణా కి చెందిన అమ్మాయిలను టార్గెట్ గా చేసుకొని మస్తాన్ సాయి మోసం చేస్తున్నట్లు గుర్తించారు. సినిమా అవకాశాలు .. ఇతర ప్రలోభాలకు గురి చేసి మస్తాన్ సాయి యువతుల్ని వంచిస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఈ క్రమంలో లావణ్య కూడా మస్తాన్ సాయి ట్రాప్ లో పడినట్లుగా తెలుస్తోంది. మస్తాన్ సాయితో కలిసి డ్రగ్స్ తీసుకోవడం ప్రారంభించిన తర్వాతనే లావణ్య దూరమైందని.. డ్రగ్స్ తీసుకోవద్దని ఎన్ని సార్లు చెప్పినా వినలేదని రాజ్ తరుణ్ మీడియా సమావేశంలో చెప్పారు. లావణ్య కూడా మస్తాన్ సాయితో పరిచయం ఉందని చెప్పింది కానీ.. అంతకు మించి పెద్దగా వివరాలు జోలికి వెళ్లలేదు. డ్రగ్స్ వ్యాపారంపై పంజా విసురుతున్న హైదరాబాద్ పోలీసులు.. మస్తాన్ సాయిని అరెస్టు చేస్తే ప్రధానంగా గుట్టు రట్టవుతుందని క్లారిటీ రావడంతో నిఘా పెట్టారు. తన కోసం పోలీసులు వెదుకుతున్నారని తెలిసిన తర్వాత మస్తాన్ సాయి.. అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే డ్రగ్స్ బిజినెస్ మాత్రం మానలేదు. డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ.. గుంటూరు రైల్వే స్టేషన్ లో దొరికినట్లు దొరికి తప్పించుకున్నాడు. కానీ తర్వాత పోలీసుల నిఘాకు దొరికిపోయాడు. విచారణలో సంచలన విషాయలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఆలయంలో నంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ రాయదుర్గం ఆగస్టు 13:** రాయదుర్గం మండల పరిధిలోని చదవడం గొల్లల దొడ్డి గ్రామంలోని, లింగాల బండపై వెలసిన పశుపతి నాథ ఆలయంలో సోమావారం అర్ధరాత్రి దుండగులు బీభత్సం సృష్టించారు. గ్యాస్ వెల్డింగ్ కట్టర్ తో ఇనుప డోర్లను కట్ చేసి ఆలయంలోకి చొరబడి నాలుగు దిక్కుల్లో ఉన్న నంది ముఖాలకు నల్ల బట్టను కట్టి పూజలు నిర్వహించి, పడమర ఉన్న నంది ముఖంను ధ్వంసం చేశారు. ఉదయం పూజలు చేయడం కోసం ఆలయానికి విచ్చేసిన పురోహితులు జడప్ప దొంగతనం జరిగిందని గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు అర్బన్ సిఐ శ్రీనివాసులు ఘటనా స్థలానికి చేరుకొని జరిగిన ఘటనపై పూజారితో ఆరా తీశారు. తరువాత క్లూస్ టీమ్ ను రప్పించి విచారణ చేపట్టి దుండగులు త్వరలో పట్టుకుంటామని తెలిపారు. దేశంలో నేపాల్ తర్వాత చెప్పుకోదగ్గ పశు పతినాథ ఆలయంలో ఈ ఘటన జరగడం పట్ల భక్తులు ఆందోళనలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ప్రతిష్టమైన బద్రత ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావడం కాకుండా చూడాలని కోరారు

## హత్య కేసులో నిందితుల అరెస్టు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ చీరాల, ఆగస్టు 13:** బాపట్ల జిల్లా చీరాల మండలం ఆదినారాయణపురం వద్ద ఈ నెల ఆరోవ తేదిన జరిగిన సయ్యద్ అమీన్ ఆరీఫ్ అనే యువకుడి హత్య కేసును పోలీసులు చేధించారు.ఎనిమిది మంది నిందితులు ఈ నేరానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు.. వీరిలో ప్రధాన నిందితుడు రౌడి షీటర్ సందీప్ తో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకోగా పారారిలో ఉన్న మహేంద్ర, వంశీల అనే మరో ఇద్దరు నిందితులు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లుగా అడిషనల్ ఎస్పి విఠలేశ్వరరావు మీడియాకు తెలిపారు. స్నేహితుడు మనోజ్ తో కలిసి ఆరీఫ్ చీరాల నుండి ఈపూరుపాలెం వెళ్ళుతుండగా ఆదినారాయణపురం వద్ద అదే మార్గంలో కారులో వెళ్ళుతున్న నిందితులకు సైకిల్ పై వెళ్ళుతున్న ఆరీఫ్ బైక్ పై వెళ్ళుతున్న మనోజ్ లు సైడ్ ఇవ్వలేదనే కారణంతో కారులోని ఎనిమిది మంది నిందితులు మనోజ్ పై దాడి చేసి ఆరీఫ్ పై కోడి కత్తులతో విచక్షణా రహితంగా దాడిచేసి హత్యకు పాల్పడ్డారని..ఈ నేరాన్ని ముద్దాయిలు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. హత్య కేసులో నిందితుల పై గతంలో పలు స్టేషన్ లలో రౌడి షీట్స్ తో పాటు పలు కేసులు ఉన్నట్లు ఏఎస్పీ విశ్వేశ్వరరావు తెలిపారు.

## ఏసీబీ వలలో అడిషినల్ కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ రంగారెడ్డి ఆగస్టు 13:** రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డిని ఎసిబి ట్రాప్ చేసి పట్టుకుంది. ధరణిలో ఒక పని చేసేందుకు ఎనిమిది లక్షలు అడిషనల్ కలెక్టర్ డిమాండ్ చేసాడు.

బాధితుడు జక్కిడి ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తో జాయింట్ కలెక్టర్ ను ఏసీబీ ట్రాప్ చేసింది. ధరణి వెబ్సైట్లో ప్రొహిబిటెడ్ లిస్ట్ నుండి 14 గుంటల భూమిని తొలగించాలని బాధితుడు కోరాడు. ఈ పని చేసేందుకు ఎనిమిది లక్షలు సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డి డిమాండ్ చేసాడు. బాధితుడి పిర్యాదు మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. బాధితుడు కారులో డబ్బులు ఇస్తున్నప్పుడు ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి చెబితేనే తాను డబ్బులు తీసుకున్నట్లు సీనియర్ అసిస్టెంట్ ఏసీబీకి చెప్పాడు. ఏసీబీ అధికారుల ముందే జాయింట్ కలెక్టర్కు ఫోన్ చేసాడు. పెద్ద అంబర్పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు డబ్బులు తీసుకురావాలని అడిషినల్ కలెక్టర్ ఫోన్లో మాట్లాడాడు. పెద్ద అంబర్పేట్ వద్ద భూపాల్ రెడ్డి కి సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ డబ్బులు ఇస్తుండఏసీబీ గా పట్టుకుంది.

## అన్న క్యాంటీన్ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే




స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పెనమలూరు, ఆగస్టు 13: ఉయ్యూరులో ఈనెల 15వ తేదీన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా సంబంధిత ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వ తారీఖున ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు. ముందుగా 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా మొదటి అన్న క్యాంటీన్ ఉయ్యూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదగా ప్రారంభించడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజు, మున్సిపల్ కమిషనర్ వల్లభనేని సత్యనారాయణ కౌన్సిలర్లు పాల్గొన్నారు


## 259 మందితో హైడ్రా టీం ..ఎవరెవరంటే.?

గ్రేటర్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్) HYDRA కు అవసరమైన ఆఫీసర్లు, సిబ్బందిని కేటాయించింది ప్రభుత్వం.259 మంది ఆఫీసర్లు,సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

ఒక్క ఐపీఎస్, ముగ్గురు గ్రూప్ 1 స్థాయి ఎస్పీలు,5 మంది డిప్యూటీ స్థాయి సూపరింటెండెంట్లు, 21 మంది ఇన్స్పెక్టర్లు,33 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు,5 మంది రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు,12 మంది రిజర్వ్ ఎస్ఐలు, 101 మంది కానిస్టేబుల్స్,72 మంది హోంగార్డ్స్,6 మంది అనలిటికల్ ఆఫీసర్లను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. 3500 మంది అవసరమని హైడ్రా కమిషనర్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైడ్రాకు ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్ గా రంగనాథ్ ఉన్నారు.

**త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్: రంగనాథ్**

2,500 చదరపు కిలో మీటర్ల పరిధి ఉన్న హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ ?స్టేషన్ ఏర్పాటవుతుందని రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.. ఈ పోలీస్ ?స్టేషన్ ద్వారానే ఎస్?వోటీ ఏర్పాటు చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెడ్తామన్నారు. హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫుల్ సపోర్టు ఉందని చెప్పారు. పార్క్? స్థలాలను కాపాడే కాలనీ సంఘాలకు మద్దతిస్తామన్నారు. హైడ్రాకు మొత్తం 3,500 మంది సిబ్బంది అవసరమని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. హైడ్రా కింద అసెట్? ప్రొటెక్షన్?తోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో 72 టీమ్స్?ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.



### భారీగా పెరగనున్న భూముల విలువ

- మొదటి పేజి తరువాయి

విలువ పెంపు అమల్లోకి తేనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ భూముల ధరలు 50 నుంచి 100 శాతం, వ్యవసాయేతర భూముల విలువ 15 శాతం పెరగనున్నట్లు సమాచారం.ఏ భూముల విలువ ఎక్కడ, ఎంతమేర పెంచాలనే దానిపై ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వీటిపై ఈ నెలాఖరులో అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనుందని సమాచారం. ఆ తర్వాత భూముల విలువ పెంపుపై ప్రభుత్వంతుది నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. అలాగే పెంచిన భూముల విలువ అమలుపై ఈ నెల17లోగా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుందని సమాచారం. గతంలో నిర్ణయించిన మేర ఈ నెల 1వ తేదీ నుంచి పెంచిన భూముల ధరలు అమల్లోకి రావాల్సి ఉంది. కానీ ఇటీవల రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు బదిలీ చేయడంతో ఈ ప్రక్రియ వాయిదా పడింది. అలాగే బహిరంగ మార్కెట్ లో భూముల ధరలపై మరింతగా అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం భూముల విలువ పెంచనున్నట్టు ప్రకటించడంతో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయిరాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వసతులు ఉన్న భూముల ధరలు ఎకరం రూ.30–రూ.40 లక్షల వరకు పలుకుతున్నాయి. సాగునీటి సదుపాయం లేని చోట్ల భూముల ధరలు ఎకరం రూ.15 –రూ.20 లక్షల వరకు ఉన్నాయి. అయితే ప్రభుత్వం లెక్కల ప్రకారం... వీటి విలువ మాత్రం రూ.16 వేల నుంచి రూ.2 లక్షల వరకు మాత్రమే ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ధరలు, బహిరంగ మార్కెట్ ధరల్లో భారీగా వ్యత్యాసం ఉంటుంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం భూముల విలువను పెంచేందుకు నిర్ణయించింది. హైవేలు, రోడ్ల పక్కన ఉన్న వ్యవసాయ భూములు పలు చోట్ల ఎకరం రూ.కోటి వరకు పలుకుతుంది. దీంతో వ్యవసాయ భూముల విలువ భారీగా పెంచాలని ప్రభుత్వం భావిస్తుంది. అలాగే ప్లాట్ల విలువను 15 శాతం వరకు పెంచనున్నట్టు తెలుస్తోందిబీఆర్ఎస్ సర్కార్ 2021, 2022లో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువను వరుసగా పెంచింది. గతంలో బహిరంగ మార్కెట్ లో ధరలను బట్టి 30 నుంచి 50 శాతం పెంచారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భూముల వాస్తవ, మార్కెట్ విలువల మధ్య భారీ తేడాలు లేకుండా చూడాలని, ఈ మేరకు భూముల విలువ పెంచాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయంపై ఇప్పటికే కలెక్టర్ల కమిటీ మార్కెట్ విలువలను అధ్యయనం చేసి, భూముల విలువ ప్రతిపాదనలు రూపొందించింది. భూముల విలువ పెంపుపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ సైతం క్షేత్రస్థాయి అధ్యయనం చేసి నివేదిక రూపొందించింది. రాష్ట్రంలోని సరాసరిగా 30 నుంచి 40 శాతం మేర భూముల విలువ పెరిగే అవకాశం ఉందని సమాచారం.

## ఇంకా దొరకని... 131 మంది...

- మొదటి పేజి తరువాయి

ఈ ఘటన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా స్పందించి సహాయ చర్యలు చేపట్టాయి. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కీలక ప్రకటన చేశారు. వాయనాడ్‌లో వినాశకరమైన ఘటన తర్వాత ఇప్పుడు చలియార్ నది, దాని ఒడ్డు, చుట్టుపక్కల అటవీ ప్రాంతాలలో భారీ సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించనున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, పోలీసు, అగ్నిమాపక దళం, అటవీ శాఖ అధికారులతో సహా 190 మంది సభ్యుల బృందం ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు ఎడిజిపి ఎంఆర్ అజిత్ కుమార్ తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు 200లకు పైగా మృతదేహాలను గుర్తించగా.. 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు పేర్కొన్నారు. రెండు వారాలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ దొరకని వారి జాడ కోసం చలియార్ నది, పరిసర అటవీ ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. ఎగువ ప్రాంతం మొత్తం పూర్తి అయిందని, ప్రస్తుతం దిగువన తమ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రస్తుం నీటిమట్టం తగ్గడంతో మృతదేహాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. సోమవారం చేపట్టిన గాలింపులో పలు శరీర భాగాలు లభ్యమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.30న సంభవించిన కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు రాష్ట్ర అధికారులు తెలిపారు. 200మంది మృతదేహాలను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మృతదేహాలలో 51 మందిని గుర్తించలేదు. ఇంకా 130 మందికి పైగా గల్లంతయ్యారు. గత సోమవారం సెర్చ్ ఆపరేషన్‌లో కొన్ని మృతదేహాల భాగాలను అధికారులు కనుగొన్నారు. విపత్తు ప్రభావిత ప్రాంతంలో ఉదయం ప్రారంభమైన సెర్చ్ ఆపరేషన్ ఐదు ప్రాంతాలుగా విభజించబడింది. అయితే ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో కొంతసేపు నిలిచిపోయింది. అన్ని ప్రాంతాలను మళ్లీ ఇంచు ఇంచు స్కాన్ చేసే వరకు సెర్చింగ్ కొనసాగుతుంది. వాయనాడ్ జిల్లాలోని ముండక్కై, చురల్‌మల ప్రాంతాలను కొండచరియలు దాదాపు పూర్తిగా నాశనం చేశాయి. సవాళ్లతో కూడిన భూభాగంలో బృందాలు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. బాధిత కుటుంబాలకు వారి ఆప్తుల కడసారి చూపునైనా దక్కించేందుకు రెస్క్యూ బృందాల కృషి చేస్తున్నాయి. ఈ భారీ సెర్చ్ ఆపరేషన్‌లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు నిశ్చయించుకున్నారు. ఇంకా ఎవరైనా ప్రాణాలతో ఉన్నారా లేదా ప్రభావిత ప్రాంతాల్లో గల్లంతైన వారి మృతదేహాలను వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు క్లిష్ట పరిస్థితులతో కూడా పోరాడుతూనే ఉన్నాయి.

## రాజ్యసభలో బీజేపీకి మెజార్టీ....

- మొదటి పేజి తరువాయి

ఎగువసభలో ప్రస్తుతం ఉన్న 229 స్థానాలలో బిజెపికి 87 మాత్రమే ఉన్నాయి. ఎన్‌డిఎలోని ఇతర పార్టీలతో కలిసి ఆ బలం 105కు చేరింది. ఆరుగురు నామినేటెడ్ సభ్యులు ఎలాగూ అధికార పక్షానికే ఓటు వేస్తారు కనుక ప్రభుత్వ పక్షాన 111 మంది సభ్యులు ఉన్నట్లు. సెప్టెంబరులో రాజ్యసభలోని 12 స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. వాటిలో పదకొండు స్థానాలు బీజేపీ ఖాతాలోనే పడనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు సహా పలు కీలక బిల్లులు ఆమోదం పొందాలంటే రాజ్యసభలో మెజారిటీ సాధించడం బిజెపికి తప్పనిసరి. కాంగ్రెస్‌కు 26 మంది సభ్యులు ఉండగా మిత్రపక్షాల బలం 58. అంటే ఇండియా కూటమి మొత్తం బలం 84. వైసిపికి చెందిన 11 మంది, బిజెడికి చెందిన 8 మంది ఉన్నారు. తాము వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తామని ఆ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి. తొమ్మిది రాష్ట్రాల నుండి 12 స్థానాలకు వచ్చే నెల 3వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. జమ్మూకాశ్మీర్ నుండి నలుగురు ఎగువసభకు ఎన్నిక కావాల్సి ఉంది. అక్కడ శాసనసభ లేకపోవడంతో ఎన్నికలు జరగవు. దీంతో రాజ్యసభ సభ్యుల సంఖ్య 241కి తగ్గుతుంది. రాజ్యసభలో మొత్తం 245 స్థానాలు ఉన్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్ కి సంబంధించి అసెంబ్లీలు లేకపోవడంతో నాలుగు సీట్లు ఖాళీగా ఉన్నాయి . ప్రస్తుతం పన్నెండు స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతున్నాయి. ఈ పన్నెండు కాకుండా 229 మందిలో ఎన్డీఏ పార్టీలకు 105 మంది సభ్యులు ఉన్నారు. మరో ఆరుగురు నామినేటెడ్ సభ్యులు కూడా బీజేపీకే మద్దతిస్తారు. అంటే 111 మంది. ఉపఎన్నికలు జరుగుతున్న 12 రాజ్యసభ స్థానాల్లో 11 బీజేపీ , మిత్రపక్షాల ఖాతాల్లో ఏకగ్రీవంగా పడనున్నాయి అంటే 122 మంది సభ్యుల బలం ఉన్నట్లే. ప్రస్తుతం 241 సీట్ల రాజ్యసభలో 122 మంది సభ్యులు అంటే.. సాధారణ మెజార్టీ వచ్చినట్లే. వైసీపీ, బీజేడీ మద్దతు బీజేపీకి అక్కర్లేదు. పదకొండు మంది రాజ్యసభ సభ సభ్యులు ఉన్న వైసీపీ.. తమ అవసరం బీజేపీకి ఉందని ఆ పార్టీ నేతలు సందర్భం వచ్చినప్పుడల్లా చెబుతున్నారు. సెప్టెంబర్‌లో ఉపఎన్నికలు పూర్తయిన తర్వాత ఎన్డీఏ కూటమికి ఇక ఎవరి అవసరం ఉండకపోవచ్చు. అందుకే.. వక్ఫ్ బిల్లును అప్పటికే సభలోకి వచ్చేలా జేపీసీకి పంపించారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# సిరీస్ గెలిచేది మేమే.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీపై మాజీ దిగ్గజం జోస్యం




ఆస్ట్రేలియా- భారత్ జట్ల మధ్య జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి క్రేజ్ నెక్ట్స్ లెవల్లో ఉండడం గ్యారంటీ. టెస్ట్ క్రికెట్ లో అసలైన మజాను చూపిస్తాయి. అగ్ర జట్లు.. స్టార్ ఆటగాళ్లు.. స్టేడియం నిండా ప్రేక్షకులు.. వెరసి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసక్తికరంగా మారుస్తాయి. మరోసారి ఈ మెగా సిరీస్ అభిమానులకు కిక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. రోహిత్ శర్మ కెప్టెన్ గా భారత్ ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. నవంబర్ 22 నుంచి జనవరి 3 వరకు ఈ సిరీస్ జరుగుతుంది.ఈ టెస్ట్ సిరీస్ పై ఆసీస్ దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ జోస్యం చెప్పాడు. ఈ సారి 3-1 తేడాతో టీమిండియాపై ఆస్ట్రేలియా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. ఇది ఒక పోటీ సిరీస్ అవుతుందని.. చివరిసారిగా ఆస్ట్రేలియాలో జరిగిన రెండు సిరీస్ లను భారత్ గెలుచుకుందనే విషయం ఆసీస్ కు తెలుసని చెప్పుకొచ్చాడు. ఐదు టెస్టులు జరగడం చాలా ఉత్తేజకరంగా ఉందని.. చాలా మ్యాచ్ లు డ్రా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని పాంటింగ్ తెలిపాడు.

1991%-%92 తర్వాత ఇరుజట్ల మధ్య ఐదు టెస్ట్ల సిరీస్గా నిర్వహించడం ఇదే తొలిసారి. గతంలో ఎక్కువగా నాలుగు టెస్ట్ల సిరీస్గానే నిర్వహించేవారు.సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ నవంబర్ 22న పెర్త్ లో జరుగుతుంది. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్ వేదికగా రెండో టెస్టు డే నైట్ జరుగుతుంది. డిసెంబర్ 14 నుంచి 18 వరకు గబ్బాలో మూడో టెస్ట్.. డిసెంబర్ 26 నుంచి 30 వరకు ఎప్పటిలాగే నాలుగో టెస్ట్ బాక్సింగ్ డే రోజున ప్రారంభమవుతుంది.మెల్బోర్న్ లో ఈ టెస్ట్ జరుగుతుంది. చివరిదైన ఐదో టెస్ట్ జనవరి 3 నుంచి 7 వరకు సిడ్నీ వేదికగా జరుగుతుంది.

ఆస్ట్రేలియా గడ్డపై చివరగా జరిగిన రెండు టెస్టుల సిరీస్ను భారత జట్టు గెలుచుకుంది. విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ 72 ఏళ్లలో తొలిసారి 2-1 తేడాతో ఆసీస్ గడ్డపై సిరీస్ గెలిస్తే.. 2020-21లో తాత్కాలిక కెప్టెన్ అజింక్య రహానే సారథ్యంలో 2-1 తేడాతో సిరీస్ గెలుచుకుంది. చివరిసారిగా 2023 లో నాలుగు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ను భారత్ 2-1 తేడాతో గెలుచుకోవడం విశేషం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2025 సైకిల్ లో భాగంగా ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారనుంది.

# : ఇంగ్లాండ్తో టెస్ట్ సిరీస్.. శ్రీలంక బ్యాటింగ్ కోచ్గా మాజీ ఇంగ్లీష్ బ్యాటర్





ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా శ్రీలంక మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను ఆడనుంది. ఈ సిరీస్ కు ముందు శ్రీలంక క్రికెట్ మాజీ ఇంగ్లిష్ బ్యాటర్ ఇయాన్ బెల్ను బ్యాటింగ్ కోచ్గా నియమించినట్లు మంగళవారం (ఆగస్ట్ 13) ప్రకటించింది. బెల్ ఆగస్ట్ 16న జట్టుతో కలిసి పనిచేయడం ప్రారంభిస్తాడని సిరీస్ ముగిసే వరకు ట్రావెలింగ్ స్క్వాడ్తో ఉంటాడని లంక క్రికెట్ బోర్డు తెలిపింది. ఇంగ్లాండ్ లో సిరీస్ ఆడుతూ మాజీ ఇంగ్లాండ్ బ్యాటర్ ను కోచ్ గా నియమించడం లంక జట్టుకు కలిసి రానుంది. శ్రీలంక క్రికెట్ CEO యాష్లే డిసిల్వా మాట్లాడుతూ.. ఇంగ్లాండ్ లోని పరిస్థితులపై అవగాహన ఉన్న బెల్ ను కోచ్ గా నియమించడం ఆటగాళ్లకు ఉపయోగపడుతుంది. ఇయాన్కు ఇంగ్లండ్లో ఆడిన అనుభవం ఉంది. అతని సూచనలు ఈ కీలక పర్యటనలో మా జట్టుకు సహాయపడుతుంది". అని డిసిల్వా అన్నాడు. ఇంగ్లాండ్ తరపున 118 టెస్టులు ఆడిన బెల్.. 42.69 సగటుతో 7,727 పరుగులు చేశాడు. ఇందులో 22 సెంచరీలు ఉన్నాయి. తొలి టెస్టు ఆగస్టు 21న ఓల్డ్ ట్రాఫోర్డ్లో ప్రారంభం కానుంది. భారత్పై 27 ఏళ్ల తర్వాత 2-0 తేడాతో వన్డే సిరీస్ను గెలుచుకున్న శ్రీలంక ఫుల్ జోష్ లో ఉంది. ఈ సిరీస్ కు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ దూరమవ్వడం ఇంగ్లీష్ జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ లో భాగంగా ఇరు జట్లకు ఈ సిరీస్ కీలకం కానుంది.

# పాకిస్థాన్ ఒలింపిక్ విజేతకు ఉగ్రవాదుల సన్మానం






ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్ 2024లో పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ గోల్డ్ మెడల్ గెలుచుకున్న విషయం తెలిసిందే. భారత బల్లెం వీరుడు నీరజ్ చోప్రాసహా మరో ఐదుగురితో పోటీపడిన అర్షద్ అగ్రస్థానంలో నిలిచి పసిడిని సొంతం చేసుకున్నాడు. దాంతో, అతనిపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కొందరు భారతీయులూ మన ఏషియన్ ప్రాంతానికీ ఓ స్వర్ణం వచ్చింది కదా..! అని అతడిని పొగిడారు. తాజాగా, అతనికి ఐక్యరాజ్యసమితి నిషేధిత ఉగ్రవాదులతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు బహిర్గతమైంది.

**ఉగ్రవాదితో సంభాషణ**

పాకిస్తానీ ఫీల్డ్ అథ్లెట్ అర్షద్ నదీమ్కు నిషేధిత ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు తెలిపేలా ఓ వీడియో బయటకొచ్చింది. ఆ వీడియోలో అతను తీవ్రవాద సంస్థ లష్కరే తోయిబా నాయకుడు హారిస్ ధార్తో సంభాషిస్తున్నాడు. నదీమ్ యొక్క ఒలింపిక్ అచీవ్మెంట్ను ధార్ ప్రశంసించడం కనిపిస్తోంది. లష్కరే తోయిబాను ఐక్యరాజ్యసమితి తీవ్రవాద సంస్థగా ప్రకటించింది. ఈ హారిస్ ధార్ LeT ఉగ్రవాది, ముంబై పేలుళ్ల సూత్రధారి హఫీజ్ సయీద్ స్థాపించిన మిల్లీ ముస్లిం లీగ్ రాజకీయ పార్టీకి జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నాడు. పాక్ అథ్లెట్ పారిస్ నుండి తిరిగి వచ్చిన తర్వాత ఈ కలయిక జరిగినట్లు తెలుస్తోంది. ఈ వీడియోపై అంతర్జాతీయ మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి. కాగా, ఇప్పటివరకూ ఈ వీడియోపై నదీమ్ నోరు మెదపకపోవటం గమనార్హం.

# సినీఇండస్ట్రీలో పలుకుబడి కోసమే పెళ్లిళ్లు: నోరా ఫతేహి

బాహుబలి %--%మనోహరి.. - నోరా ఫతేహి సెలబ్రిటీ ప్రపంచంలో కృత్రిమ పెళ్లిళ్ల గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇండస్ట్రీలో పలుకుబడి కోసం పేరును ఉపయోగించుకోవడం కోసం సెలబ్రిటీ జంటలు పెళ్లి చేసుకుంటారని నోరా ఫతేహి వ్యాఖ్యానించింది. మనసుతో కాకుండా వృత్తిగత ఎదుగుదల కోసం పెళ్లి చేసుకోవడం సరి కాదని సూచించింది. తాజా ఇంటర్వ్యూలో నోరా ఫతేహి.. కీర్తి, అధికారం లేదా డబ్బు కోసం ఇతరులను ఉపయోగించుకునే క్లౌట్ ప్రిడేటర్స్ గురించి మాట్లాడారు. రణవీర్ అల్లాబాడియాతో పాడ్ కాస్ట్ లో నోరా ప్రేమలో ఉన్నట్లు నటించే ప్రముఖ జంటల గురించి వెల్లడించాడు. వారిలో చాలా మంది పాపులారిటీ కోసమే కలిసి ఉన్నారని అన్నారు. ఈ ప్రముఖులు %--%కాలిక్యులేటివ్%--% అని విమర్శించింది. ఇక్కడ జంటలు వారి వృత్తిని, వ్యక్తిగత జీవితాన్ని మిళితం చేస్తారు. అందువల్ల డిప్రెషన్ మరియు ఆత్మహత్య వంటివి అనుభూతి చెందుతారు అని సంచలన వ్యాఖ్యలు చేసింది.

నోరా ఫతేహి సెలబ్రిటీ జంటలపై ఒక రేంజులో విరుచుకుపడింది. క్లౌట్ ప్రెడేటర్స్ మిమ్మల్ని మీ కీర్తిని



ఉపయోగించాలనుకుంటారు. నిజానికి అలాంటి వారు నాతో ఉండలేరు... అందుకే నేను అబ్బాయిలతో డేటింగ్లో తిరగడం మీరు చూడరు.. సినీపరిశ్రమలో పలుకుబడి కోసం పెళ్లి చేసుకుంటారు. ప్రజలు ఈ భార్యలను లేదా భర్తలను నెట్వర్కింగ్ కోసం సర్కిల్ల కోసం, డబ్బు కోసం, ఔచిత్యం కోసం కూడా ఉపయోగించుకుంటారు. నేను ఆ వ్యక్తిని పెళ్లి చేసుకోవాలి కాబట్టి నేను మూడేళ్లపాటు సంబంధితంగా ఉండగలను! అని వారు అనుకుంటారు. ఎందుకంటే ఆమెకు కొన్ని సినిమాలు విడుదలయ్యాయి.. అవి బాక్సాఫీస్ వద్ద బాగా రాణిస్తున్నాయి.. కాబట్టి నేను ఆ వేవ్పై అడుగు వేసాను! అని నోరా వ్యాఖ్యానించింది.

**కీర్తి అధికారం కోసమే ఇదంతా..**

ఇదంతా డబ్బు కీర్తి కోసం మాత్రమే. ఈ అబ్బాయిలు - అమ్మాయిలు డబ్బు, కీర్తి, అధికారం కోసం వారి మొత్తం జీవితాన్ని నాశనం చేసుకుంటారు. ప్రేమించని వ్యక్తిని పెళ్లి చేసుకుని, కొన్నాళ్లు వారితో కలిసి జీవించడం కంటే దారుణం ఏమీ లేదు... మన ఇండస్ట్రీలో చాలా మంది ఇక్కడ ఆ పనికిమాలిన పని చేస్తున్నారు. వారు సరైన శిబిరం లేదా సర్కిల్లలో ఉండాలని కోరుకుంటున్నందున... వారు సంబంధితంగా అనుబంధం కలిగి ఉండాలని కోరుకుంటారు. ఎందుకంటే వారి కెరీర్ ఎక్కడికి వెళుతుందో వారికి తెలియదు. కాబట్టి వారికి కొంత బ్యాకప్ ప్లాన్ కావాలి. ప్లాన్ %బీ%, ప్లాన్ %దీ%, ప్లాన్ %జ%... పని పని.. ఇంటి జీవితం ... వ్యక్తిగత జీవితం మరేదైనా మీ వ్యక్తిగత జీవితాన్ని, మానసిక ఆరోగ్యాన్ని - ఆనందాన్ని త్యాగం చేయడం నాకు అర్థం కాలేదు. మీరు రెండింటినీ కలపలేరు.. ఎందుకంటే మీరు ఎప్పటికీ సంతోషంగా ఉండలేరు. ఆపై మీరు నిరాశకు గురై ఆత్మహత్య చేసుకునేప్పుడు మీరు ఇదంతా తెలుసుకుని ఆశ్చర్యపోతారు... అని జీవిత సత్యాలపై ఘాటైన వ్యాఖ్యలు చేసింది.

**నలుపు రంగులో అమృతా ఖాన్విల్కర్ అద్భుత మైన షాట్స్**



**రెజీనా కసాండ్రా యొక్క అద్భుతమైన స్నాప్లు మరియు మ్యాక్సీ మ్యాజిక్!**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com